అధ్యయన గ్రంథం

ఎం.ఏ., తెలుగు

(ద్వితీయ సంవత్సరం)

సెమిస్టర్ - 3 : పేపర్ - 4

తెలుగు సాహిత్య ప్రక్రియలు

సంపాదకులు

ఆచార్య సాగి కమలాకర శర్మ

సంచాలకులు

ఆచార్య ఎన్.సిహెచ్. భట్రాచార్యులు

ఆచార్య జి. రాంరెడ్డి దూరవిద్యాకేంద్రం

ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ - 500007

పాఠ్యాంశాల రచయితలు

ఆచార్య ఎన్. భక్తవత్సల రెడ్డి
పూర్వ రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
పూర్వ అధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

ఆచార్య సాగి కమలాకర శర్మ
అధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

ఆచార్య గంపా వెంకట రామయ్య
ఆచార్యులు, భారతీయ భాషలు, అధ్యయన శాఖ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూ ఢిల్లీ

ఆచార్య కరిమిండ్ల లావణ్య
డీన్, ఆర్ట్స్ ఫ్యాకల్టీ, తెలంగాణ విశ్వవిద్యాలయం, డిచ్‌పల్లి, నిజామాబాద్.

ఆచార్య వి. త్రివేణి
ఆచార్యులు, తెలుగు అధ్యయన విభాగం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

ఆచార్య కాకునూరి సూర్యనారాయణ మూర్తి
ఆచార్యులు, తెలుగు శాఖ, ప్రభుత్వ సిటీ కళాశాల (స్వ), హైదరాబాద్.

డా. దహగాం సాంబమూర్తి
ప్రధానాచార్యులు (విశ్రాంత), ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్.

డా. ఎస్. రఘు
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా. సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి
అధ్యక్షులు, తెలుగు శాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, డిచ్‌పల్లి, నిజామాబాద్.

డా. దత్తయ్య అట్టెం
సహాయాచార్యులు, తెలుగుశాఖ, ఎస్.వి.కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ.

డా. జె. భారతి
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అలేరు, యాదాద్రి భువనగిరి జిల్లా.

డా. డి. కామేశ్వర రావు
అధ్యాపకులు, రచయిత, పరిశోధకుడు, హైదరాబాద్.

డా. పత్తిపాక మోహన్
తెలుగు సంపాదకులు, నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా.

శ్రీ ఎం. నారాయణ శర్మ
రచయిత, విమర్శకుడు, పరిశోధకుడు.

డా. ఎం. దేవేంద్ర
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా. సిద్ధుల జ్యోతి
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా. బోచ్కర్ ఓమ్ప్రకాశ్
తెలుగు ఉపాధ్యాయులు, అవధాని, నిజామాబాద్.

శ్రీ ఎం. విప్లవ కుమార్
పరిశోధకుడు, రచయిత, హైదరాబాద్.

తెలుగు సాహిత్య ప్రక్రియలు – విషయ క్రమం

I.	1. సాహిత్య ప్రక్రియ నిర్వచనం–వికాసం	.. డా. సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి	1
	2. ప్రాచీన సాహిత్య ప్రక్రియలు	.. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి	12
	3. ఆధునిక సాహిత్య ప్రక్రియలు	.. ఎం. నారాయణ శర్మ	22
	4. జానపద సాహిత్య ప్రక్రియలు	.. ఆచార్య ఎన్. భక్తవత్సల రెడ్డి	33
II.	5. పురాణాలు	.. డా. జె. భారతి	45
	6. ఇతిహాసాలు	.. డా. సిద్ధుల జ్యోతి	52
	7. కావ్యం	.. ఆచార్య సాగి కమలాకర శర్మ	59
	8. ప్రబంధం	.. డా. దత్తయ్య అట్టెం	69
	9. కథాకావ్యం	.. డా. ఎం. దేవేంద్ర	81
III.	10. పాట	.. ఎం. విప్లవ్ కుమార్	94
	11. ద్విపద	.. ఆచార్య కరిమిండ్ల లావణ్య	109
	12. శతకం	.. ఆచార్య సాగి కమలాకర శర్మ	119
	13. పదకవిత	.. ఆచార్య వి. త్రివేణి	138
	14. యక్షగానం	.. ఆచార్య కాకునూరి సూర్యనారాయణ మూర్తి	163
IV.	15. ఖండకావ్యం	.. డా. డి. కామేశ్వర రావు	172
	16. వచన కవిత	.. డా. ఎస్. రఘు	182
	17. మినీ కవిత	.. డా. ఎస్. రఘు	198
	18. గజల్	.. డా. పత్తిపాక మోహన్	207
	19. అవధానం	.. డా. బోచ్కర్ ఓమ్ప్రకాశ్	215
V.	20. యాత్రాచరిత్ర	.. డా. దహగాం సాంబమూర్తి	233
	21. స్వీయచరిత్ర – జీవితచరిత్ర	.. ఆచార్య గంపా వెంకటరామయ్య	242
	23. అనువాదం	.. డా. దత్తయ్య అట్టెం	252
	24. ప్రసార మాధ్యమాలకు రచన	.. డా. దహగాం సాంబమూర్తి	261
	22. పరిశోధన	.. ఆచార్య గంపా వెంకటరామయ్య	271

23. అనువాదం

విషయక్రమం

ఉద్దేశం
ప్రవేశిక
అనువాద పద వివరణ
అనువాదం నిర్వచనాలు
అనువాదం - ఆవశ్యకత
తెలుగులో అనువాద ప్రక్రియ ప్రారంభం
అనువాదం - రకాలు
అనువాద సమస్యలు
ప్రక్రియ ప్రధాన గ్రంథాలు
మాదిరి పరీక్షాప్రశ్నలు

ఉద్దేశం

లోకంలో ప్రతిభామూర్తులు ఎందరో ఉంటారు. ఆ యా ప్రతిభామూర్తులు అనేక రంగాల్లో ఉంటారు. వారు వారి మాతృభాషలో రాసిన వేరు వేరు గ్రంథాలు ఆ యా ప్రాంతాలకే పరిమితమవుతుంటాయి. అటువంటి సందర్భంలో ఒక భాషలోని ప్రత్యేకాంశాలు మరో భాషలోకి అనువాదం అయినప్పుడే ఆ యా గొప్ప విశేషాలు మరో సమాజానికి పరిచయం అవుతాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా అనువాదాలు అందుకే ప్రాధాన్యం వహిస్తున్నాయి. అయితే అనువాదం చేయడానికి కూడా కొన్ని పద్ధతులుంటాయి. ఆ పద్ధతుల ననుసరించి అనువాదాలు చేస్తుండాలి. అనువాద ప్రక్రియ విధివిధానాలను తెలుసుకోవడానికి ఈ పాఠం ఉద్దేశించబడింది.

ప్రవేశిక

ప్రపంచం విశాలమైనంది. భాషలు అసంఖ్యాకమైనవి. వ్యక్తుల భావాలు వైవిధ్యమైనవి. ప్రతి వ్యక్తికి మాతృభాషే సంపూర్ణంగా వస్తుంది. మరే ఇతర భాషలు ఒకటి రెండు వచ్చినప్పటికి వాటిని మాతృభాష స్థాయిలో నేర్చుకోలేరు. మేధావులు కొందరు వారి భాషలోనే గొప్ప ఆవిష్కరణలు చేస్తారు. ఆ ఆవిష్కరణలు వీలైనంత వరకు ఎక్కువమంది దగ్గరకి వెళ్ళడం ముఖ్యం. అది ఉపయోగకరం కూడా. దానికి ఏకైక తోడ్పాటు ఒక అనువాదం. ఈ అనువాదాల వలన కొందరిని గురించి మరికొందరికి తెలుస్తుంది. భిన్న దేశాల, భాషల, సంస్కృతుల, ప్రజల్ని ఒకే తాటి మీద నడిపించుటకు కూడా అనువాదం కొంత ఉపయోగపడుతుంది. పూర్వం సంస్కృతం నుండి తెలుగు భాషలోకి అనువాదాలు విరివిగా వచ్చాయి. తెలుగు భాష నుండి సంస్కృతంలోకి కూడా అనేక అనువాదాలున్నాయి. ప్రస్తుతం అన్ని భాషల్లోనూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది. అనువాద ప్రక్రియ గూర్చి ఈ పాఠంలో అధ్యయనం చేద్దాం.